
ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 12 | మే | 2025 | పేజీలు: 4



# ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ చంద్రమోహన్

4

## ప్రాణహిత చేవెళ్ల పునర్ ప్రారంభంతో సంబరాలు జరుపుకుంటున్న

# రైతులు కాంగ్రెస్ నాయకులు





**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ న్యూస్ మే 11.** కామారెడ్డిపట్టణ కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పైలాన్ వద్ద జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కైలాస్ శ్రీనివాసరావు. గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూరైతు కళ్ళలో ఆనందమే షబ్బీర్ అలీ లక్ష్యంరైతుల పక్షపాతి షబ్బీర్ అలీ ప్యాకేజీ పనులపై సమీక్ష హర్షణీయం జిల్లా ప్రజలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు హర్షణీయమని అన్నారు నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల కాళేశ్వరం 20,21,22 ప్యాకేజీ ద్వారా జిల్లాలో సాగు నీరు అందించేందుకు చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పష్టం చేయడం యావత్ రైతాంగం కళ్ళల్లో ఆనందం కలిగించే అంశమన్నారు. జిల్లాకు చెందిన రైతులకు శాశ్వతంగా సాగు నీటి పరిష్కారం భూసేకరణ , తదితర బిల్లుల చెల్లింపు కోసం 23 కోట్ల రూపాయలు మంజూరు చేయించి రైతంగానికి తీపి కబురు అందించారన్నారు. ఎత్తిపోతల పథకం పై రైతుల ఆశలు చిగురిస్తున్నాయని జిల్లా స్వస్యశ్యామలంగా మారుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా

## కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి



పాల్వంచ ప్రజాజ్యోతి మే 11. మందు పాతర పేలి మృతి చెందిన కానిస్టేబుల్ శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటానని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం పాల్వంచలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇటీవల ఆపరేషన్ కగార్ లో భాగంగా ములుగు జిల్లా వాజేడు ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో నక్సలైట్ లు అమర్చిన ల్యాండ్ మైన్ పేలి వీర మరణం పొందిన కామారెడ్డి నియోజకవర్గం పల్వంచ మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శ్రీధర్ మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు.



## టోల్ ప్లాజా అక్రమంగా నిర్మిస్తున్నారని

# రైతుల ఆవేదన

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 11.** బిక్నూర్ టోల్ ప్లాజా, నూతనంగా నిర్మించుటకు. రైతుల పొలాలను ప్రారంభించారు. రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా. నిర్మిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు పర్మిషన్ ఒక స్థలంలో. వేరొక సర్వే నెంబరు లో ఉంటే అక్రమంగా వేరొక స్థలంలో అది రైతులా పొలంలో నుండి. టోల్ ప్లాజా నిర్మాణానికి సిద్ధపడుతున్నారని. కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నా కానీ. టోల్ ప్లాజా కాంట్రాక్టులు అధికారులు ఎలాంటి. చర్యలు తీసుకోవట్లేదని. ఇంతటితో ఆపకపోతే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని. పక్కకు సర్వీస్ రోడ్ కూడా ఇవ్వకుండా. టోల్ ప్లాజా నిర్మించడమేందని. రైతులను మోసం చేసి ఎలా టోల్ ప్లాజా నిర్మిస్తారు. అని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.



## కల్కి భగవతి భగవానుల ఆలయంలో శ్రీ శక్తి వరం కార్యక్రమం

### మహిళలకు మార్గ నిర్దేశం చేసిన శ్రీ ప్రణయ దాసాజీ

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 11:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల ఆలయంలో ఈ రోజు మహిళల కోసం ప్రత్యేకంగా స్త్రీ శక్తి వరం అనే కార్యక్రమాన్ని శ్రీ ప్రణయ దాసాజీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ ప్రణయ దాసాజీ మార్గ నిర్దేశనం చేస్తూ మహిళలలో దాగి ఉన్న శక్తిని జాగ్రత్తపరిచి మహిళలకు ఆరోగ్యం ఐశ్వర్యం బాంధవ్యాలకు సఖ్యత సౌభాగ్యం సవాళ్లను ఎదుర్కోవడం నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం నిర్ణయాలను తీసుకునే శక్తిని పెంపొందించుకోవడం వంటి అనేక అంశాలలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల అనుగ్రహంతో వారందరికీ మార్గ నిర్దేశం చేసి ఆనంద స్థితిని ఉన్నత చైతన్య స్థితిని మహిళలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం మహిళలు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని ఉపయోగించుకుని జీవితంలో సంతోషాన్ని అమ్మ భగవానుల అనుగ్రహంతో పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ చంద్రమోహన్

**రెంజల్, మే 11(ప్రజాజ్యోతి ):** ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని రేంజల్ ఎస్సై కే చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతినిత్యం దొంగతనాలు ఎక్కువగా అవుతున్నాయని రెంజల్ మండల ప్రజలందరూ ఈ దొంగతనాలు జరగకుండా ఉండడానికి కొన్ని జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఆరుబయట నిద్రించవద్దని వేరే ఊర్లోకి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు మరియు ఆభరణాలు ఇంట్లో ఉంచకూడదని, ఒకవేళ ఇంటికి తాళం వేస్తే ఆ తాళం కనిపించకుండా ఉండేలా చూసుకోవాలని అలాగే ఆరు బయట బట్టలు అరవేసి ఉంచాలని ఎవరైనా ఇంటికి తాళం వేసి వేరే ఊర్లకు వెళ్ళేటప్పుడు దగ్గరలో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వవలెను అని తదితర జాగ్రత్తలు వహించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# సాయుధపోరులో తెలంగాణ బెబ్బులి గంగులుదొర!

## మే 12 సోయం గంగులు దొర వర్ధంతి..!

### గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత



**రామారెడ్డి, మే 11 (ప్రజా జ్యోతి)** ప్రపంచ చరిత్రలో ఆదివాసీ పోరాటాలు అనన్యమైనవి. భూమికోసం, భుక్తి కోసం, దోపిడీదారుల పీడన శక్తుల నుండి విముక్తి కోసం, ఆదివాసీలు చేసిన స్వయం పాలన ఉద్యమాలు చరిత్రలో విస్మరించబడటం నేటి పాలకులు, చరిత్రకారుల దౌర్భాగ్యస్థితిని గుర్తు చేస్తున్నాయి. ఇంకా చరిత్ర పుటల్లో చివరి మజిలీగా ఆదివాసీల త్యాగాలు మిగిలాయి. అనామకంగా మిగిలిన వారిలో రాంజీగోండు, కుమరం సూరు, గుండా ధుర్ , గంటందొర, మల్లు దొర వంటి యోధుల వరుసలో సోయం గంగులు దొర కూడా భవిష్యత్తు తరాలకు గుర్తే లేకుండా పోయారు. ఫ్యూడల్ భూ సంబంధాల సమూల మార్పు కోసం తెలంగాణలో 1946 నుండి 1951 వరకు సాగిన మహోజ్వల సాయుధ పోరాటం ఒక సామాన్యుడిని సాహస యోధుడిగా మార్చింది. మట్టి నుండి మాణిక్యాలు వెలికి తీసినట్టు మట్టి మనుషుల నుండి మహా యోధుడిగా ఎదిగిన ఆ భూమి పుత్రుడే గంగులు దొర.

#### ఉద్యమ ప్రస్థానం...!

కోయ బెబ్బులిగా ప్రసిద్ధి చెందిన గంగులు నిజాం రాజ్యం 9 లోని దట్టమైన పాల్వంచ (పాత తాలూకా) అటవీ పరిధిలో తిరుగులేని నాయకుడు. ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లా దమ్మపేట మండలం జమేదారు బంజర అనే కోయగూడెంలో రాముడు, పాపమ్మ దంపతులకు 1918లో జన్మించారు. గంగులు వ్యక్తిత్వం గానీ, పోరాట నాయకత్వం గానీ, శౌర్యపరాక్రమాలు గానీ, కోందు గిరిజనులలో ఆయనపై గల అపార ఆదరాభిమానాలు గానీ ఎవరు సమగ్రంగా చిత్రీంచలేకపోయారు. గంగులు ఉద్యమ జీవితం మూడు దశల్లో ఉన్నట్టు తెలుస్తోంది. మొదటి దశలో గోదావరి తీరాన పేరంటాలపల్లి వద్ద ఆశ్రమం నిర్మించుకున్న బాలానంద స్వామి కనుసన్నల్లో సింగరాజు నాయకత్వలో నడిచిన నిజాం వ్యతిరేక పోరాటంలో గంగులు దళ నాయకుడిగా కీలక బాధ్యత వహించాడు. రెండో దశలో కమ్యూనిస్టులతో (1947-48) కలిసి పాల్గొంది అటవీ ప్రాంతాన్ని కమ్యూనిస్టుల ముఖ్య స్థావరంగా మార్చడంలో కీలక భూమి పోషించాడు. మలి దశలో జలియన్ వాలాబాగ్ దురంతం లాంటి పోలీసు ముసుగులోనూ మూడేండ్లపాటు కమ్యూనిస్టుల ఏరివేత వందల మందిని అనకోతి సాగించిన యూనియన్ సైన్యంపై పటిష్టమైన వ్యూహంతో మెరుపుదాడులు చేశాడు. గంగులు రజాకార్లను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు.

సోయంగంగులు యవ్వనంలో గోదావరి తీరంలోని వేలేరుపాడు మండలం పేరంటాలపల్లిలో బాలానంద స్వామి ఒక ఆశ్రమాన్ని నిర్మించాడు. కూనవరం, కట్యూను పరిసరాలోని కొండారెడ్డి, కోయ జనులకు విద్యాబుద్ధలు నేర్పుతూ, వారికి తిండి గింజలు పంచి పెడుతూ ఆదుకుంటున్నారు. ఆ స్వామి అనుచరుడైన సింగరాజు మాత్రం ఆదివా యువకులను సమీకరించి రజాకార్లతో పోరాడుతున్నారు. సాంప్రదాయక శిస్తులు (పుల్లరి) ఆక్రమవీ సేకరణ, వర్తక మోసాలను నిరసిస్తూ బాణం, కత్తి, వడిసెల వంటి ఆయుధాలతో నిజాం వ్యతిరేక పోరాటానికి పూనుకున్నాడు. సింగరాజు. నిజాం నిరంకుశత్వాన్ని ప్రచారం చేస్తూ మరోపక్క పేదల ఆస్తులు దోచుకోవడం, భూస్వాముల నుండి చంగాలు, దొంగచాటు కలప వ్యాపారం వంటి ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి, చివరికి యూనియన్ సైన్యంలోకి పారిపోయాడు. ఇలా సింగరాజు ప్రస్థానం ముగిసింది. అనతి కాలంలోనే కమాండర్ స్థాయికి ఎదిగిన గంగులు 1948 మార్చిలో పాల్వంచ ఏరియాలోకి ప్రవేశించిన కమ్యూనిస్టు దళంలో చేరిపోయాడు. గంగులు పార్టీలో చేరిన తర్వాతే కాస్త చదువుకోవడంతో సీపీఐ కమిటీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేవాడు. చురుకైన య-వతతో గ్రామ కమిటీలు నిర్మించాడు. కూలీరేట్ల పెంపు, పాలేర్ల జీతాల పెంపు, అక్రమ లెవీ సేకరణకు, అటవీ శాఖ కాజేసే పుల్లర్లకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నడిపాడు. పార్టీలో సెంట్రల్ కమాండర్ గా ఎదిగాడు. స్టెల్లా 'కాల నిర్మాణంలో గంగులు కీలకపాత్ర పోషించంతో పాల్వంచ అంగల్ పూర్తి కమ్యూనిష్టుల స్థావరంగా మారింది.

#### గంగులు పోరాట ఫలితంగా...!

సువిశాల పాల్వంచ రూపు రేఖలు మారాయి. దమ్మపేట సంద్రంగా ఒక చెట్టు వద్ద ఉద్యమ జెండాను పాతాడు. ఒక ప్రజా కంటక భూస్వామిని అంతమొందించాడు. దీంతో భూస్వాములు గూడేలను వదిలి పారిపోయారు. అటవీ, రెవెన్యూ శాఖల జులుం నశించింది. అన్ని శిస్తులు రద్దయ్యాయి. భూమి, అడవిపై హక్కు లభించింది. స్వాతంత్ర్యానంతరం తొలుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తెలంగాణ మాత్రం భారత యూనియన్ లో విలీనం కాలేదు. ఈ నేపథ్యంలోనే 1948, సెప్టెంబర్ 13న యూనియన్ ప్రభుత్వం పోలీసు చర్య పేరిట నిజాం ప్రభుత్వంపై సైనిక దాడికి దిగింది. ఆధునిక ఆయుధాలతో 50వేల మంది సైనిక బలగాలు జనరల్ చౌదరి నేతృత్వంలో నిజాం భూభాగాన్ని చుట్టుముట్టడంతో 1948, సెప్టెంబర్ 17న నిజాం సర్కార్ లొంగిపోయింది. తెలంగాణలో వెల్లోడి నేతృత్వంలో సైనిక పాలన విధించబడింది. ఏజెన్సీ గూడేల నుండి భూస్వాములు పారిపోయి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రతీకారంగా 1948 నుండి 1951 వరకు యూనియన్ సైనికులు ఇల్లందు, పాల్వంచ, రమ్మపేట, బూర్గంపాడు, వేలేరుపాడు ప్రాంతాల్లోని విప్లవకారులను, సానుభూతిపరులను, సామాన్యులను చిత్రహింసలు పెట్టారు. తెలంగాణ ప్రజానీకంపై ఆదివాసీలపై భారత సైన్యం విశృంఖలంగా, వికృతంగా దాడులు చేసింది. గంగులును మట్టుబెడితే తప్ప పాల్వంచ ఏరియాలో ఉద్యమాన్ని అణచలేమని భూస్వాములు, రాజకీయ నాయకులు, పోలీసు, మిలిటరీ భావించింది. అందుకు ఆంధ్రా సరిహద్దులోని జీలుగుమిల్లి (ప.గో) అనుకొని ఉన్న పాలచర్లకు చెందిన గంగులు సమీప బంధువైన వొగ్గెల చంద్రమ్మను పావుగా వాడుకున్నారు. ఆమె ఇచ్చిన జీలుగు కల్లు తాగి గంగులు స్పృహ కోల్పోయాడు. సైన్యం బంధించి రహస్యంగా దాచింది. పార్టీ రహస్యాలు చెప్పమని గంగులును చిత్రహింసలు పెట్టింది. అయినా ఏ విషయం బయటికి పొక్కలేదు. దమ్మపేటలో గంగులు కట్టిన జెండాను విప్పడానికే దమ్ముచాలని సైనికులు పిరికిగా బంధించి రుద్రాక్షపల్లిలోని రావిచెట్టుకు కట్టివేసి, వీరున్ని 1951, మే 21న కాల్చిచంపి నిస్సిగ్గుగా ఎదురు కాల్పులుగా చిత్రీకరించారు.

#### గుర్తింపుకు నోచుకోలేదు...!

రజాకార్లను ఎదిరించిన సాహస వీరుల్లో కుమ్రంభీమ్ తర్వాత ఆకోవలో సోయం గంగులు దొర కూడా ఉన్నారని అతికొద్ది మందికి మాత్రమే తెలుసు. నైజాం నవాబుతో, పెత్తందార్లతో పోరాడుతూ 32 ఏండ్లలోనే అమరుడయ్యాడు. ప్రభుత్వం ఆ కుటుంబానికి స్వాతంత్య సమర యోధుడి పింఛన్ కూడా కల్పించలేదు. 68 ఏండ్లు దాటినా గంగులు వారసులైన సోయం రాములు, వెంకటేశ్వర్లు, పోతురాజులు సాధారణ వ్యవసాయ కూలీలుగా బతుకుతున్నారు. రంపచోడవరం, మారేడుమిల్లి, బుట్టాయిగూడెం ప్రాంతాల్లో అల్లూరి సీతారామరాజుతో కలిసి గంగులు మన్యం పోరాటంలో పాల్గొన్నట్టు చరిత్ర చెబుతోంది. గంగులు దొర జీవిత చరిత్రను వెలుగులోకి తేవాలి. ఆపరేషన్ కగార్ వంటి దుశ్చర్యల వల్ల ఆదివాసీలు సంక్షోభంలో చిక్కుకోకుండా ఉద్యమిస్తేనే మహోజ్వల సమాజాన్ని స్వప్నించిన ఆ మహా యోధుడు సోయం గంగులు దొరకు మన నివాళీ అర్పించి నట్లవుతుంది.





## బీర్కూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత వైద్య

**ప్రజా జ్యోతి బీర్కూర్ మే11.** బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామంలో బిగ్ టీవీ వారి ఆధ్వర్యంలో 7 హిల్స్ హాస్పిటల్ బాన్సువాడ లైన్స్ క్లబ్ బోధన్ వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి అందరికీ ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి మాజీ సర్పంచ్



## ఆలయం వద్ద చెత్తను తొలగిస్తున్న యువకులు

**ప్రజా జ్యోతీ జుక్కల్ ప్రతినిది మే 11** పెద్ద కొడప్గల్ మండలములోని సాధారణంగా వేసవి యువకులు ఆటలకు సమయం కేటాయిస్తూ ఉంటారు. కానీ పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన యువకులు మాత్రం ఆటలతోపాటు భక్తి మార్గాన్ని అనుసరిస్తున్నారు. సుమారు 40 మంది ఆదివారం ఉదయం గ్రామంలోని శివాలయం, సాయిబాబా ఆలయం పరిసరాలను శుభ్రం చేసి భక్తిని చాటుకున్నారు. అలాగే ప్రతి శనివారం సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్నట్లు యువకులు తెలిపారు. యువకులను పలువురు అభినందిస్తున్నారు.



## ప్రజల ఆరోగ్యమే నాకు ముఖ్యం

**ఆర్మూర్, మే 11 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, ప్రజల ఆరోగ్య విషయంలోనూ ముందుంటా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని మల్ల రెడ్డి నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగడం నారాయణ, (జక్రానపల్లి ) బి నెగిటివ్ రక్తం అవసరం ఉండగా సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన వెంటనే స్పందించి హాస్పిటల్ కి వెళ్లి రక్తాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి

# గ్రామాల్లో బీభత్సం సృష్టిస్తున్న కోతులు

**వనాల్లో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా**

**జనాలపై దాడి మండలంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది.**

**ఏ గ్రామంలో చూసినా కోతు ఇళ్లలోకి చొరబడి బీభత్సం**

**నియంత్రణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**



ఎల్లారెడ్డి మే 11( ప్రజా జ్యోతి) వనాల్లో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. మండలంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. ఏ గ్రామంలో చూసినా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. ఇళ్లు, దుకాణాల్లో తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కూరగాయలు, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇళ్లలోని ఆహార పదార్థాలు వస్తువులు చిందర వందర చేస్తున్నాయి. కిరాణ షాపులు, పండ్ల దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడదతో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి. ఆరు బయట ఎండబెట్టిన పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలనూ కోతులు వదలడం లేదు. ఇళ్లలో ఉన్న మామిడి, జామ, బొప్పాయి, ఇతర పండ్ల చెట్లు, కూరగాయల చెట్లను, పంటలనూ కోతులు వదలకుండా ధ్వంసం చేస్తున్నాయి.

### భయాందోళన చెందుతున్న ప్రజలు

కోతుల బెడద రోజు రోజుకు ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో ఎదురు తిరిగి దాడి చేసి గాయపరుస్తున్నాయి. చాలా మంది కోతుల దాడిలో గాయపడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఎల్లారెడ్డి లోని పదుల సంఖ్య కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందినట్లు వైద్యులు చెబుతున్నారు . కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను బందించి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. తాము చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల బారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. ఆహార పదార్థాలు, కూరగాయలను ఎత్తుకెళ్తున్నాయి. కూరగాయలు, ఇతర పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే అవి దాడులకు దిగుతున్నాయి. అధికారులు వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలి.



**దిప్లాలాల్ నాయక్**

**బాలాజీ నగర్ తండా ఎల్లారెడ్డి**

# ఆనంద్ హాస్పిటల్ వెళ్తే అంతులేని ఆరోగ్యం

**ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు పోటెత్తిన రోగులు**


**రోగులకు ఉచితంగా మందులు రక్త పరీక్షలు**

**హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన, ఆనంద్ రెడ్డి,**

**రోగులను పరీక్షించిన డాక్టర్స్ అరుణ్ రెడ్డి, పూజా రెడ్డి**

**ఆర్మూర్ మే 11 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపాలిటీ పెర్కిట్ లో నూతనంగా ఏర్పాటైన ఆనంద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ప్రజలకు సేవ చేయడంలో మేము సైతం ముందుంటామని ఆనంద్ హాస్పిటల్ డాక్టర్, అప్పాల అరుణ్ రెడ్డి, తెలిపారు.దానికోసమే మా హాస్పిటల్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని అన్నారు. దాదాపు 300 నుండి 500 వరకు రోగులను పరీక్షించి వారికి మెరుగైన వైద్యం అందించి ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్మూర్ లోనే అత్యధిక ఆదునాథన పరికరాలతో ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశామని హైదరాబాద్ లో లాగానే వైద్యం ఇక్కడ కూడా ఉంటుందని సామాన్య ప్రజలు హైదరాబాద్ వెళ్లే పరిస్థితిలో ఉండరని అందుకని అలాంటి వైద్యమే ఇక్కడ అందిస్తామని తెలిపారు.చిన్నపిల్లల డాక్టర్ అయిన నేనుఅప్పుడే పుట్టిన పిల్లల నుండి పెద్దయ్యే వరకు వైద్యం అందిస్తానని తెలిపారు.మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్ ఫుల్ గా కొనసాగిందని తెలిపారు. పాల్గొన్న డాక్టర్ లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.












### ప్రసూతి డాక్టర్ గా పూజారెడ్డి, డిజిఓ

ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో పెర్కిట్ లో నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాదులో ఉండి కార్పొరేట్ వైద్యం చేయొచ్చు కానీ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మంచి ఆరోగ్యం అందించాలని ఉద్దేశంతో మేము ఆలోచించి మనం వైద్యులమైనప్పటికిని గ్రామీణ ప్రజానీకానికి వైద్య సేవలు అందించే సంకల్పంతో హాస్పిటల్ నిర్మించడం జరిగిందన్నారు. ప్రజల అనారోగ్య దృష్ట్యా ఆనంద్ హాస్పిటల్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. గర్భవతి అయినా నుండి ప్రసవం జరిగేవరకు పేషెంట్ నో జాగ్రత్తగా చూసుకునే బాధ్యత మాధవి తెలిపారు. ఉచిత మెగా క్యాంప్ లో గర్భవతులు బాలింతలకు మెరుగైన వైద్యం అందించి ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి క్యాంపులు ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తామని డాక్టర్ పూజా రెడ్డి, తెలిపారు.

### ఎముకల డాక్టర్ షారిక్, ఆర్థోపెడిక్

ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి రోగులను పరీక్షించడం జరిగిందన్నారు ఎముకలు కీళ్ల నొప్పులు ఉన్న రోగులు పచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు.వారిని పరీక్షించి వైద్యం చేసి మోకాళ్ళ నొప్పులకు కీళ్ల నొప్పులకు ఎముకలకు చూపించు కోడానికి వచ్చిన రోగులను క్షుణ్ణంగా పరీక్ష చేసి ఉచితంగా పరీక్షలు మందులు అందించడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో మెరుగైన వైద్య సేవలు ఆర్మూర్ ప్రాంత ప్రజలకు అందిస్తామని డాక్టర్ షారిక్ తెలిపారు.

### జనరల్ మెడిసిన్

### డాక్టర్ గంప ధీరజ్ కుమార్,

ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. వాతావరణ మార్పు ప్రభావంతో వచ్చే జ్వరాలకు సరైన చికిత్స చేసి మందులు ఇస్తేనే తగ్గుతుందని డాక్టర్ తెలిపారు. హెల్త్ క్యాంప్ కు వచ్చిన రోగులను పరీక్షించి దగ్గు జ్వరం విష జ్వరాలు జలుబు ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా పరీక్షలు జరిపించి మందులు ఉచితంగానే ఇవ్వడం జరిగింది రాబోవు రోజుల్లో ఆర్మూర్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని డాక్టర్ గంప దిరాజ్ కుమార్ తెలిపారు.


హెల్త్ క్యాంపు లో భాగంగా స్త్రీల వైద్య సమస్యలు చిన్న పిల్లల సమస్యలు బిపి, షుగర్, విష జ్వరాలు, దీర్ఘకాలిక జ్వరాలు, నరాల కీళ్ల , ఎముకల నొప్పులు, బోన్ మినరల్ డెన్సిటీ (బిఎండి) పరీక్ష ఉచితంగా చేయడం జరిగింది ఎక్స్రే ఈసీజీ, ఉచితంగా తీయడం జరిగింది అని డాక్టర్,అరుణ్ రెడ్డి, తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## 30 ఏండ్ల అ 'పూర్వ' కలయిక



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 11.** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా... అనే పాటను నిజం చేస్తూ 30 ఏండ్ల తరువాత పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక ద్వారా ఒక్కచోట చేరి సందడి చేశారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1994-95 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు నేటికీ ఎక్కడెక్కడో స్థిరపడగా 30 ఏళ్ల అపూర్వ కలయిక ద్వారా వారందరూ ఒకచోట చేరారు. పూర్వ విద్యార్థుల కమిటీ నిర్వాహకుడు నాగారపు శేఖర్ , వారి మిత్రబృందం సహకారంతో వీరంతా ఆదివారం దోమకొండ మండలం పెద్దమ్మ గుడి ఆవరణలో గల ఫంక్షన్ హాల్లో కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను తలచుంటూ చిన్న పిల్లల్లా మారి సందడి చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి హుషారుగా వారందరూ పాల్గొన్నారు. వీరిలో చాలా మంది వివిధ రంగాలలో స్థిరపడి ఉన్నతంగా రాణించారు. ప్రభుత్వ ఉద్యోగాలను సాధించినవారు కూడా ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా తమకు చిన్నపుడు విద్యాబుద్దులు నేర్పిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పండరినాథ్ కు పూలమాల వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పండరినాథ్ మాట్లాడుతూ, 30 సంవత్సరాల తర్వాత కూడా మమ్మల్ని గుర్తుంచుకొని కార్యక్రమాన్ని పిలిచిన విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థులు జీవితంలో తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తమ గురువులు నేర్పిన విద్యతోనే తాము నేడు ఈ స్థానంలో ఉన్నామని గర్వంగా తెలిపారు. తమ బ్యాచ్కు చెందిన నలుగురు మిత్రులను కోల్పోవడం జరిగిందని వారి కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా తాము చదివిన పాఠశాలలోని బాగా చదివే విద్యార్థులకు తమ బ్యాచ్ గుర్తుగా అవార్డు రూపంలో గానీ, నగదు రూపంలో గానీ వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బొమ్మరి శ్రీనివాస్, పాలకుర్తి శేఖర్, డాక్టర్ సునీల్ కుమార్, మాల బోయిన రాజు, కె. రమేష్, పి శ్రీనివాస్, సిరిమంచి నర్సింలుతో పాటు 100 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## అప్పులు తీర్చలేక వ్యాపారి ఉరివేసుకొని మృతి

**ఆర్మూర్, మే 11 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ రాజారాం నగర్ కాలనీ కి చెందిన గుడ్ల ప్రవీణ్,35 వృత్తి వ్యాపారం, వ్యాపారం చేసి కుటుంబం పోషించేవాడు అయితే వ్యాపారంలో నష్టం వచ్చిందని అప్పులు ఎక్కువయ్యాయని తీర్చే మార్గం లేదని నేను చనిపోతానని భార్యతో చెప్పి సాయంత్రం 6 గంటలకు ఇంటి నుండి వెళ్లిపోయాడు తిరిగి రాకపోయేసరికి ఉదయకాలం కుటుంబ సభ్యులు వెతకగా అదే ప్రాంతంలో స్మశాన వాటికలో ఉన్న వేప చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించగా వెంటనే పోలీసులకు సమాచారం అందడంతో వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు సీఐ సత్యనారాయణ,తెలిపారు.





## ఈ ఏ పి సి ఈ టి ఫలితాలలో సందీపని కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 11:** కామారెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఆదివారం వెల్లడించిన ఈ ఏ పి సి ఈ టి ఫలితాలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారనీ ఆ కళాశాల డైరెక్టర్ బాలాజీ రావు తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో గోలివడ్డ నవదీప్ 3443 ర్యాంకు, సర్వత్ ఫాతిమా మసీర 3850 ర్యాంకు, సాయి రిశ్విత రెడ్డి 4265 ర్యాంకు, భాగ్యలక్ష్మి 6001 ర్యాంకు, మస్సీరా మలిహ 6399 ర్యాంకు, బిలాల్ 9177 ర్యాంకు, రిత్విక్ 9965 ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో సిహెచ్ శివ కార్తీక్ 6979 ర్యాంకు సాధించారన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులను, ఉపన్యాసకులను అభినందించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలపడం జరిగిందనీ ఆయన పేర్కొన్నారు.



## అలరించిన కామారెడ్డి డాన్స్ గ్రూప్ నృత్య ప్రదర్శన

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 11.** మాచారెడ్డి మండలం లోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం కామారెడ్డి డ్యాన్స్ గ్రూపుకు చెందిన బాలికలతో ప్రదర్శించిన నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో అలరించింది. అనంతరం బాలికలను ఆలయం తరపున సన్మానించారు. ఉదయం సేవా కాలం ప్రాబోధ కి శాంతి పాఠం ద్వారా తోరణ పూజలు చతుస్థానార్చన అగ్ని ముఖం మూల మంత్ర హవనములు, మూలమూర్తికి అష్టోత్తర శతఘటభిషేకం పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు పళ్ళ రసాలతో అభిషేకం పూర్ణాహుతి బలిహరణ తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, మూలమంత్ర హవనములు పూర్ణాహుతి, నరసింహ సహస్రనామార్చన జయంతి సందర్భంగా డోలోత్సవం, నరసింహ అవతార ప్రవచనం పల్లకి సేవ తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీధర్ రావు, కమిటీ డైరెక్టర్లు, వేద పండితులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, వివిధ జిల్లాలలో నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారిచే నృత్య ప్రదర్శన క్లాసికల్ డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాగిరెడ్డిపెట్,మే11(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో 2010-11సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాలలో స్థిరపడిన ఒకచోట కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కొని పాత జ్ఞాపకాలను గుర్తుచేర్చుకున్నారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి,నరేందర్,ఉమాదేవి రాజ్య లక్ష్మి,వెంకటరమణ వరలక్ష్మి,సుష్మ,మమత పుష్పలత దేవయ్య, వెంకట్,సీతా బాయి ప్రవీణ,సరస్వతి, ప్రవీణ్ పీఈటీ అర్చనలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సదాశివ నగర్ ప్రజా జ్యోతి మే 11** సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలకు చెందిన 2006 2007 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి 2006 2007లో చదువు చెప్పిన ఉపాధ్యాయులు రావడం జరిగింది విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వారు చిన్నప్పటి చేసిన కోతి శ్రేష్టలు మరియు ఇతర చేష్టలను గుర్తు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

